
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

GHMC hmda TS-bPASS

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.

GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595



# క్రైమ్ THE మిర్రర్®
Voice of Anti Corruption
## తెలంగాణ జిల్లాలు
శనివారం 12-04-2025 | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్




# మూర్ఖుడు రేవంత్ రెడ్డి

- ఎమ్మెల్సీ ఎన్నికల విజయమే సమాధానం
- మొగోళ్లను బతుకమ్మ ఆడించిన చరిత్ర బిఆర్ఎస్‌ది
- బీజేపీ కార్యకర్తల కష్ట ఫలితమే ఇద్దరు ఎమ్మెల్సీల విజయం
- మెదక్ ఎంపీ రఘునందన్ రావు

మిగతా 2లో

**మెదక్ (క్రైమ్ మిర్రర్):** బీజేపీ కార్యకర్తల కష్ట ఫలితమే ఇద్దరూ బీజేపీ ఎమ్మెల్సీల విజయమని ఎంపీ రఘునందన్ రావు పేర్కొన్నారు. మెదక్ జిల్లా కేంద్రం లో శుక్రవారం సాయి బాలాజీ గార్డెన్స్ లో బీజేపీ జిల్లా అధ్యక్షుడు వల్దాస్ మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్కా కొమరయ్య, పట్టభద్రుడు ఎమ్మెల్సీ అంజిరెడ్డి, ఎంపీ రఘునందన్ రావు ను గజమాలతో

# 45 రోజుల్లో 3.18 కోట్ల విలువైన 1060 మొబైల్ ఫోన్‌లను సైబరాబాద్ పోలీసులు స్వాధీనం

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** డిసిపి క్రైమ్స్ ఎల్. సి. నాయక్ పర్యవేక్షణలో, సైబరాబాద్ పోలీసుల సిసిఎస్, ఐటి సెల్, సోషల్ మీడియా బృందాలు మొబైల్ ఫోన్ రికవరీ యొక్క 6వ దశను విజయవంతంగా పూర్తి చేశాయి. గత 45 రోజుల్లో, వారు సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్ ఉపయోగించి 1,060 దొంగిలించబడిన పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌లను

మిగతా 2లో




# పెట్టుబడి మోసం కేసులో నిందితుల అరెస్ట్

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** ఆన్‌లైన్‌లో ఆర్థిక మోసానికి పాల్పడిన రంగారెడ్డి జిల్లా సదాశివపేటకు చెందిన దర్జీ ఉమామహేశ్వర్ అనే వ్యక్తిని హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేశారు. హైదరాబాద్‌కు చెందిన వ్యక్తి సెయింట్ లూయిస్ కంపెనీకి సంబంధించి ఆన్‌లైన్ ఆర్థిక మోసానికి గురయ్యానంటూ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేశారు. గత సంవత్సరం జూలైలో ఎంఐఎ డ్యూరాండ్ అని చెప్పుకునే వ్యక్తి తనకు వాట్సాప్‌లో ఓ మెసేజ్ పంపారని, అతడు తాను సెయింట్ లూ యిస్ కంపెనీ ప్రతినిధిగా పరిచయం చేసుకుని, రోజువారీ అధికంగా రాబడి ఇస్తామంటూ హామీ ఇచ్చారని బాధితుడు తెలిపారు. ఒక వెబ్‌సైట్ ద్వారా క్రిస్టల్ ఉత్పత్తుల్లో పెట్టుబడి పెడితే అధిక లాభాలు ఇప్పిస్తామని ఒప్పించాడు. ఈమేరకు అత డు పంపిన నకిలీ లింక్ ద్వారా మొత్తం రూ.10,58,330 పెట్టుబడి పెట్టానని , కానీ తర్వాత వెబ్‌సైట్ బ్లాక్ చేశారని బాధితుడు పేర్కొన్నాడు. తాను మోసపోయానని గ్రహించి, సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించారని పోలీసులు తెలిపారు. బాధితుడు పెట్టుబడి పెట్టడానికి నకిలీ దరఖాస్తు లింక్‌ను పంపిన కేసులో ఉమామహేశ్వర్‌ను అరెస్ట్ చేశామని సైబర్ పోలీసులు తెలిపారు.

# జూన్ నెలాఖరిలోగా నర్మెట ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ నిర్మాణం పూర్తి చేయాలి

- దేశంలోనే లేటెస్ట్ టెక్నాలజీతో నిర్మిస్తున్న ఫ్యాక్టరీ
- తెలంగాణలోనే మోడల్ గా ఈ ఫ్యాక్టరీ రూపుదిద్దుకోవాలి
- ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని సందర్శించిన మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్

2లో



## 45 రోజుల్లో 3.18 కోట్ల విలువైన 1060 మొబైల్ ఫోన్‌లను సైబరాబాద్ పోలీసులు స్వాధీనం

(మొదటి పేజీ తరువాయి)

గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ?3.18 కోట్ల విలువైన స్వాధీనం చేసుకున్న ఫోన్‌లను ఈరోజు (11.04.2025) సైబరాబాద్ కమిషనర్ కార్యాలయంలో వాటి నిజమైన యజమానులకు అప్పగించారు.డిసిపి నొక్కిచెప్పారు,మొబైల్ ఫోన్‌లు మన దైనందిన జీవితంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి,ముఖ్యమైన సమాచారం మరియు ప్రియమైన జ్ఞాపకాలను కలిగి ఉంటాయి. దొంగలు అవిశ్రాంతంగా ఉంటారు,కాబట్టి పోలీసులు తమ రికవరీ ప్రయత్నాలలో సమానంగా పట్టుదలతో ఉండాలి.చాలా మందికి విద్య ఉన్నప్పటికీ, దొంగిలించబడిన మొబైల్‌లను దుర్వినియోగం చేయకుండా ఎలా నిరోధించాలో కొద్దిమందికి మాత్రమే తెలుసు.మీ కాలనీలు కమ్యూనిటీ ప్రాంతాలలో సిసిటీవీ కెమెరాలను ఏర్పాటు చేయడం భద్రత,భద్రతను నిర్ధారించడానికి చాలా ప్రయోజనకరంగా ఉంటుంది.పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌లను సమీపంలోని పోలీస్ స్టేషన్‌లో లేదా అన్ని రాష్ట్రాలు,కేంద్రపాలిత ప్రాంతాలలో ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉన్న సిఈఐఆర్ పోర్టల్ ద్వారా నేరుగా నివేదించాలని ఆయన ప్రజలను కోరారు.సిఈఐఆర్ పోర్టల్‌ను ఉపయోగించడం వల్ల దొంగిలించబడిన ఫోన్‌ల దుర్వినియోగాన్ని నిరోధించడంలో సహాయపడుతుందని,వాటిని త్వరగా తిరిగి పొందేందుకు వీలు కల్పిస్తుందని ఆయన హైలైట్ చేశారు.ఈ కార్యక్రమంలో, డిసిపి క్రైమ్స్ జోన్ వారీగా రికవరీ వివరాలను పంచుకున్నారు, సిసిఎస్ మాదాపూర్‌లో 245 ఫోన్‌లు, సిసిఎస్ బాలానగర్‌లో 225, సిసిఎస్ మేడ్చల్‌లో 200, సిసిఎస్ రాజేంద్రనగర్‌లో 205, సి సి ఎస్ శంషాబాద్‌లో 185 ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నారు. గ్రహీతలు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు మరియు పోలీసులు వారి సత్వర మరియు సమర్థవంతమైన చర్యకు ధన్యవాదాలు తెలిపారు.రెండు నెలల క్రితం నేను కూకట్‌పల్లి మార్కెట్‌కు తెల్లవారుజామున వెళ్ళాను, అక్కడ నా మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నాను. ఆ సమయంలో,నాకు అది తిరిగి దొరకదని నాకు ఖచ్చితంగా తెలుసు.నేను సమీపంలోని పోలీస్ స్టేషన్‌లో ఈ నష్టాన్ని నివేదించాను,నాకు ఆశ్చర్యంగా,సైబరాబాద్ పోలీసులు దానిని త్వరగా స్వాధీనం చేసుకుని నాకు తిరిగి ఇచ్చారు.

## మూర్ఖుడు రేవంత్ రెడ్డి





(మొదటి పేజీ తరువాయి)

జిల్లా అధ్యక్షుడు, పార్టీ నాయకులతో కలిసి ఘనంగా సత్కరించి, జ్ఞాపిక అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ బీజేపీ క్యాడర్ కష్ట ఫలితం ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులు విజయం సాధించడం జరిగిందని అన్నారు. రాష్ట్రంలో బీజేపీ ఎక్కడుంది అనే మూరు?లకు సమాధానమే ఎమ్మెల్సీ ఎన్నికల విజయం పేర్కొన్నారు. దేశంలో కాంగ్రెస్ పని అయిపోయిందనీ, కేవలం మూడు రాష్ట్రాల్లోనే అధికారంలో ఉందని అన్నారు. బీజేపీ ని తెలంగాణ లోకి రానివ్వం అన్న రేవంత్ ఒక మూరు?డు అన్నారు. ఇద్దరు ఎంపీలతో బీజేపీ ప్రారంభమై బీజేపీ ప్రస్థానం నేడు దేశంలోనే అధికారంలో వచ్చామని అన్నారు. తెలంగాణ లో ఏమీ చేయాలనుకుంటే అది చేస్తామని తెలిపారు. మోడీ ఒక మాట చెబితే ప్రపంచమంతా వినే స్థాయికి భారత్ మరియు పదాని మోడీ ఎదిగారని అన్నారు. ఆర్టికల్ 370 ని రద్దు చేయడం సాధ్యంకాదని చెప్పిన వారికి బుద్ధి చెప్పేలా రద్దు చేసిన ఘనత మోడీకే దక్కిందన్నారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు మోడీ కంకణ బద్ధులై ఉన్నారని అన్నారు. అయోధ్య లో రాములోరి గుడి కట్టింది బీజేపీ యే మందిరం కడితే కూడా ఎన్ని కుట్రలు చేసినా ఎదుర్కొని ఆలయాన్ని కట్టి చూపించామని అన్నారు. మెదక్ లో బీజేపీ అభ్యర్థులు గెలువరు అనుకున్న ప్రతి పక్ష పార్టీలకు మెదక్ ఎంపీతో తో పాటు రెండు ఎమ్మెల్సీలను గెలిచి చూపించామని అన్నారు. కష్టాల్లో ఉన్న బీజేపీ క్యాడర్ కు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని అన్నారు. బీజేపీ కార్యకర్తలు, తపస్ నాయకులు టీచర్స్ ఎమ్మెల్సీ ని గెలిపించారని, మెదక్ లో జడ్పి, మున్సిపల్ చైర్మన్, సర్పంచులు, ఇతర ప్రజా ప్రతినిధులు కావాలని అన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న పదేండ్లు జాగలు అమ్మినోళ్లు, నిజాం షుగర్ ఫ్యాక్టరీలు తెరిపిస్తామన్నోళ్లు ఏం చేశారని అన్నారు. మొగోళ్లను బతుకమ్మ ఆడించిన చరిత్ర బీఆర్ఎస్ ది అని అన్నారు. మల్లన్న సాగర్, రంగనాయక సాగర్, కొండపోచమ్మ సాగర్ లు వేలాది ఎకరాల పేదల భూములు సేకరించి లాక్కున్నది బీఆర్ఎస్ పార్టీ చరిత్ర అన్నారు. ఇప్పుడు భూములు ఎలా అమ్ముతారని కేటీఆర్ మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. కేసీఆర్, కేటీఆర్ లు పదేండ్ల ల్లో మీ పాలనలో ఒక్క రూపాయి అప్పు తెలేదా అని ప్రశ్నించారు. అప్పులు తెచ్చామని స్వయంగా అసెంబ్లీ లో అప్పటి ఆర్థిక మంత్రి హరీష్ రావు ఒప్పుకున్నారాని ఇప్పుడు ఎలా మాట్లాడుతున్నారని అన్నారు. రాష్ట్రానికి అవసరం ఉంటే కేంద్రం లోన్లు ఇస్తది అది రాష్ట్ర అభివృద్ధి కోసం అన్నారు. బిఆర్ఎస్ కు క్యాండిడెట్ లు లేక ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయలె అన్నారు. హైదరాబాద్ లో ఎంఐఎం కు దీటుగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ పోటీ చేస్తుందాని అన్నారు. ఎంఐఎం తో బిఆర్ఎస్ లోపాయకారి ఒప్పందం కుదుర్చుకొని సూటు కేసులు తీసుకున్నారాని ఆరోపించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కెసిఆర్, కేటీఆర్, హరీష్ ఇలాఖ లోనూ బీజేపీ అభ్యర్థులకు మెజార్టీ వచ్చిందాని అన్నారు. 12 ఏండ్ల పాలనలో ఎలాంటి అవినీతి లేకుండా మోడీ పారదర్శకంగా పాలన చేస్తున్నారని అన్నారు. వక్ఫ్ చట్టాన్ని రద్దు చేశాం ఘనత కూడా మోడీకే దక్కుతుందని అన్నారు. దేశంలో అన్ని మతాలు, అన్ని కులాలకు ఒకే చట్టం ఉండాలన్నదే మోడీ తపన త్వరలోనే ఆ చట్టం తీసుకొస్తామని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ నాయకులను గెలిపించే బాధ్యత మాపై ఉందని అన్నారు. మెదక్ జిల్లాలో కాషాయ జెండాను ఎగురవేస్తామని అన్నారు. తెలంగాణ లో బీజేపీ సీఎం కావడానికి ఆ దిశగా బీజేపీ శ్రేణులు కష్టపడాలని అన్నారు. అంతకుముందు మెదక్ వెల్కం బోర్డు నుండి ర్యాలీ గా వెళ్తూ రాందాస్ చౌరస్తాలో శివాజీ విగ్రహానికి, మహాత్మ జ్యోతిబా పూలే జయంతిని పురస్కరించుకొని ధ్యాన్చాన్ చౌరస్తా వద్ద ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్, ఓబీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రమేష్ గౌడ్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి లు శ్రీనివాస్, ఏం ఎల్ ఎన్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగి రాములు, అసెంబ్లీ కన్వీనర్ మధు, పట్టణ అధ్యక్షుడు నాయిని ప్రసాద్ ఓబీసీ జిల్లా అధ్యక్షుడు కాశీనాథ్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు బైండ్ల సత్యనారాయణ, , నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జూన్ నెలాఖరిలోగా నర్మెట ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ నిర్మాణం పూర్తి చేయాలి

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** నంగునూరు మండలం లోని నర్మెట్ట గ్రామంలో 65 ఎకరాల్లో 300 కోట్లతో నిర్మిస్తున్న ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ పనుల పురోగతిని, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, బీసీ సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్న ప్రభాకర్, ఆయిల్ పెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి సందర్శించి పనుల పురోగతిపై ఆయిల్ ఫెడ్ అధికారులకు జూన్ నెల చివరి వరకు పూర్తిస్థాయిలో ఫ్యాక్టరీ పనులు కంప్లీట్ కావాలని అధికార యంత్రాంగం అంతా సమన్వయం చేసుకొని పని చేయాలని సూచించారు. అనంతరం ఫ్యాక్టరీలోనే విలేకరుల సమావేశం లో మంత్రులు మాట్లాడుతూ రాష్ట్రంలోనే సిద్దిపేట జిల్లాలోని నర్మెట ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ మాడల్ గా ఉండాలని, ఫ్యాక్టరీలో అధునాతనమైన టెక్నాలజీతో కూడిన మిషనరీ ని ఏర్పాటు చేయడం జరుగుతుందని, అన్నారు. జిల్లా కలెక్టర్, ఆయిల్ ఫెడ్ అధికారులు జిల్లా యంత్రాంగం, ప్రతి ఒక్కరు ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు అవగాహన కల్పించలని అన్నారు. ఆయిల్ ఫామ్ సాగుతోరైతులకు దొంగల భయం, చీడపురుగులు, కోతుల బెడద, వడగళ్ల వాన, ఇలాంటి ఇబ్బందులు ఉండవు. కావున రైతులందరూ కూడా ఆయిల్ ఫామ్స్ సాగు వైపు వెళ్లాలని, దేశంలో పామాయిల్ కొరత పెద్ద ఎత్తున ఉందని , కావున పంటకు మంచి మద్దతు ధర ఉంటుందని



అన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 3500 మంది రైతులు ఆయిల్ ఫామ్ సాగు చేశారని చాలామంది రైతులు ముందుకు రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మను చౌదరి, అడిషనల్ కలెక్టర్లు గరీమ అగర్వాల్, అబ్దుల్ హమీద్, గ్రంధాలయ చైర్మన్ కేడం లింగమూర్తి, కాంగ్రెస్ నాయకులు సిద్దిపేట నియోజకవర్గం ఇంచార్జ్ పూజల హరికృష్ణ, దేవులపల్లి యాదగిరి, కొమ్ము రాజిరెడ్డి, ముత్యాల యాదగిరి. తప్పెట్ల శంకర్, జిల్లా వ్యవసాయ శాఖ, హార్టికల్చర్ అధికారులు, పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు



# ఆరోగ్యానికి చిరుధాన్యాలు ఎంతో అవసరాం...!

**జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్):** మల్యాల మండలం తక్కలపెల్లి గ్రామం లోని అంగన్వాడి పాఠశాలలో నిర్వహించినటువంటి చిరుధాన్యాలు వాటి వల్ల ఉపయోగంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి పిల్లలకు తల్లిదండ్రులకు చిరుధాన్యాల వల్ల ఉపయోగాలు వివరిస్తూ.చిరుధాన్యాల వల్ల . థైరాయిడ్. షుగర్. గుండెపోటు లాంటి వ్యాధులను అరికట్టవచ్చని తెలిపారు. పోషణ పక్షం సందర్భంగా తల్లులకు తండ్రు లకు పిల్లలకు గర్భిణీ బాలింత లకు అనుబంధ పోషక హారం పై అవగాహన కల్పించనైనది ఈ కార్యక్రమం లో అంగన్వడీ టీచర్స్ రజిత మమత బాబాయి స్కూల్ టీచర్స్ పాల్గు న్నారు.

# మండల బీసీ నూతన కార్యవర్గం ఎన్నిక



**క్రైమ్ మిర్రర్ పెగడపల్లి:** జగిత్యాల జిల్లా పెగడపెల్లి మండల జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మండల నూతన కమిటీ నీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ ఎన్నికలలో గౌరవ అధ్యక్షులుగా బండారి బీరయ్య , గౌరవ సలహాదారులుగా కట్ల సత్తయ్య , చిన్నం తిరుపతి, ముల్క రాజేశం ,గర్వంద సతీష్ గౌడ్ , మండల అధ్యక్షులుగా నీరటి రాజు కుమార్, ప్రధాన కార్యదర్శి గా గర్వందుల శేఖర్ గౌడ్, ఉపాధ్యక్షులు చెట్ల రాజు ధనియాల సురేష్ యాదవ్ , అధికార ప్రతినిధి గా తౌటు గంగాధర్ , కోశాధికారి గంగుల కొమురెల్లి , సంయుక్త కార్యదర్శి పుల్కం జలపతి , సహాయ కార్యదర్శి గొల్లపెల్లి రాంచంద్రం కార్యవర్గ సభ్యులు మంద రమేష్, బొల్లం తిరుపతి, కాల్వ రాజేశం, చందు, నెత్తెట్ల రాజేశంలను ఏక గ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ బీసీ సంక్షేమ హక్కుల కోసం పాటుపడుతామని, బిసి లను ఐక్యత చేసి సంక్షేమ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.

# ప్రతిఒక్కరూ పూలేను ఆదర్శంగా తీసుకోవాలి: రాజ్ కుమార్ రెడ్డి

- మహనీయుల ఆశయాలకనుగుణంగా ముందుకు సాగుతాం
- ఎల్బీనగర్ లో పూలే, జయశంకర్ సార్, శ్రీకాంతాచారి విగ్రహాల వద్ద నివాళులర్పించిన భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ రాజ్ కుమార్ రెడ్డి

**ఎల్బీనగర్, క్రైమ్ మిర్రర్:** ప్రతిఒక్కరిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు నాడు మహాత్మా జ్యోతిరావు పూలే ఎనలేని కృషి చేశారని, ఆయన చేసిన సేవలను నేటితరం యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. సంఘ సంస్కర్త, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే 197వ జయంతి సందర్భంగా ఎల్బీనగర్ నియోజకవర్గం ఎల్బీనగర్ చౌరస్తాలో ఉన్న మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి రాజ్ కుమార్ రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అదే విధంగా పూలే విగ్రహం పక్కనే ఉన్న తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్, తెలంగాణ మలిదశ ఉద్యమ అమరుడు శ్రీకాంతాచారి విగ్రహాలకు రాజ్ కుమార్ రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ అక్షరాస్యతతోనే అభివృద్ధి సాధ్యపడుతుందని భావించి అందరిలో అక్షరాస్యతను పెంపొందించేందుకు తన సతీమణి సావిత్రి భాయి పూలేతో కలిసి మహాత్మా జ్యోతిరావు పూలే ఎనలేని కృషి చేశారని కొనియాడారు. అదే విధంగా బడుగు, బలహీన వర్గాల బలోపేతానికి ఎంతో శ్రమించారని పేర్కొన్నారు. యువత మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు నడుం బిగించాలని సూచించారు. మహనీయుల ఆశయాలకు అనుగుణంగా తమ ఫౌండేషన్ పని చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోమటిరెడ్డి రవీందర్ రెడ్డి, వద్య చిరంజీవి, ఆదిరాల రమేష్, తీగల శ్రీనివాస్, అల్తాఫ్, రవికుమార్, మహేష్ యాదవ్, శివ తదితరులు పాల్గొన్నారు.



# బిజెపి ఆధ్వర్యంలో పల్లెకు పోదాం..

- సన్న బియ్యం ముమ్మాటికీ కేంద్రానివే..
- బిజెపి రాష్ట్ర నాయకులు కన్నం అంజయ్య

**క్రైమ్ మిర్రర్ పెగడపెల్లి:** భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు పెగడపల్లి బిజెపి మండల అధ్యక్షులు పల్లె మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో పల్లెకు పోదాం కార్యక్రమంలో భాగంగా మద్దులపల్లి గ్రామంలో తిరుగుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలు మరియు గరీబు కళ్యాణ్ అన్న యోజన పథకం కింద ఇస్తున్న సన్నబియ్యం గురించి వివరించారు. అనంతరం గిరిజన తండాలోని అజ్మీరా శ్రీనివాస్ నాయక్ ఇంట్లో సామూహిక భోజనం చేశారు..ఈసందర్భంగా బిజెపి నాయకులు కన్నం అంజయ్య ఉచిత రేషన్ బియ్యం పొందుతున్న లబ్ధిదారులతో మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల నుండి కేంద్ర ప్రభుత్వం రాష్ట్రములోని మూడు కోట్ల యాభై లక్షల మందికి ఒక్కొక్కరికి ఐదు కిలోల చొప్పున ఉచిత బియ్యం పంపిణీ చేస్తుందని దీనికి అదనంగా రాష్ట్ర ప్రభుత్వం ఒక కిలో బియ్యం మాత్రమే ఇచ్చి అన్ని తామే ఇచ్చినట్టు చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు.ఇటీవల భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని సారపాకలో ముఖ్యమంత్రి మరియు మంత్రులందరూ తిన్న సన్న బియ్యం బువ్వ మోడీ గారి ఇచ్చిన సన్న బియ్యమేనని అన్నారు. తెలంగాణా కాంగ్రెస్ నాయకులు సన్న బియ్యం దేశం అంతట ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నిస్తున్నారని దీనికి భారతదేశంలో విభిన్న సంస్కృతులు కలిగిన జీవన విధానం ఉందని ఒక్కొక్క రాష్ట్రంలో ఆయా రాష్ట్ర ప్రజల ఆహారపు అలవాట్లు ఒక్కొక్క విధంగా ఉన్నందున ఆ రాష్ట్ర ప్రజల దైనందిన జీవనంలో ఏవి అవసరమో గుర్తించి ఆయా దినుసులను కేంద్ర ప్రభుత్వం పంపిణీ చేస్తుందని అన్నారు. ఉత్తర భారతదేశంలో ఎక్కువగా గోధుమ పంటకు సంబంధించి ఆహారపు పదార్థాలు తింటారు కాబట్టి ఉత్తర భారత దేశంలో కేంద్ర ప్రభుత్వం చౌకధరల దుకాణాల ద్వారా గోధుమలు పంపిణీ చేస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రములో బియ్యం ఎక్కువగా తింటారు కాబట్టి బియ్యం పంపిణీ చేస్తుందని ఈ విషయాలు తెలియకుండ వాస్తవాలను పక్కదారి పట్టించడానికి కాంగ్రెస్ నాయకులు మాట్లాడడం సిగ్గుచేటని అన్నారు.జైశ్రీరామ్ అంటే ఏమి రాదని మాట్లాడిన ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గతవారం రోజుల నుండి గుళ్ళు గోపురాలు ఎందుకు తిరుగుతున్నారో సమాధానం చెప్పాలన్నారు. హిందూ దేవుళ్లను అవమానించడం తర్వాత దేవాలయాల చుట్టూ తిరగడం కాంగ్రెస్ నాయకులకు ఫ్యాషన్ అయిందన్నారు.ధర్మపురి మండలంలో దొడ్డు బియ్యం పంపిణీ చేస్తే ప్రశ్నించిన బిజెపి నాయకులపై అక్రమ కేసులు బనాయించి భయభ్రాంతులకు గురిచేస్తున్నారని అన్నారు.ఈకార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొమ్ము రాంబాబు, జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యం,నాయకులు తోడేటి గట్టయ్య, మన్నే రమేష్, కడారి జనార్దన్, షేరు అంజన్న,పెద్ది బీరయ్య, తడగొండ శ్రీనివాస్, నెల్లి చందు,సునీల్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# నేడు డయల్ యువర్ డిఎం

**ఎల్బీనగర్, క్రైమ్ మిర్రర్:** మిదాని ఆర్టీసీ డిపోలో ప్రయాణికులు ఎదుర్కొంటున్న సమస్యలపై డయల్ యువర్ డిఎం కార్యక్రమాన్ని శనివారం మధ్యాహ్నం 3 గంటల నుండి 4 వరకు నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ విజయ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. డయల్ యువర్ డిఎం కార్యక్రమంలో ప్రయాణికులు ఎదుర్కొంటున్న సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. డయల్ యువర్ డిఎం కార్యక్రమంలో తమ సమస్యలను తెలిపే ప్రయాణికులు ఫోన్ నెంబర్ 9959226139 లో సంప్రదించాలని ఆయన కోరారు.



# క్రైమ్ మిర్రర్ వార్తకు స్పందన

- చింతల్ చెరు వంతెన పనులను పరిశీలించిన డిఈ రవీందర్
- నాసి రకం మొరం వాడొద్దని కాంట్రాక్టర్ కి ఆదేశం
- వాహనాలు జార కుండా మంచి మొరం తొ రోడ్డును వేయాలి
- వంతెన నిర్మాణం పనుల్లో నాణ్యత పాటించక పోతే చర్యలు తప్పవు

**హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఏప్రిల్ 11:** జల్లు పడితే జారుడే..! జారుడు..! అనే శీర్షికతో శుక్రవారం నాడు క్రైమ్ మిర్రర్ దినపత్రికలో ప్రచురించిన వార్తకు రోడ్ల భవనాల శాఖ అధికారులు స్పందించారు. శుక్రవారం నాడు రోడ్ల భవనాల శాఖ డి ఈ సంగారెడ్డి జిల్లా హత్నూర మండల పరిధిలోని చింతల్ చెరు గ్రామ శివారులో నిర్మిస్తున్న వంతెన నిర్మాణం పనులకు పరిశీలించారు. కాంట్రాక్టర్ నాసిరకం మొరం వాడుతున్నారని వాహన దారులు జారీ పడి తమ వాహనాలు, మరియు తాము ప్రమాదాల బారిన పడుతున్న విషయాన్ని గురువారం క్రైమ్ మిర్రర్ దృష్టికి తీసుక వచ్చారు. గురువారం సాయంత్రం కురిసిన అకాల వర్షానికి ఆ వంతెన మొత్తం ఒక జారుడు బండలాగ మారిపోయిందన్న విషయాన్ని అధికారులు గుర్తించారు. వాహన దారులు ఆ రోడ్డు పై వెళుతూ జారిపడిన సంఘటనలు అనేకం ఉండటంతో మళ్లి అలా జరుగకుండా చర్యలు చేపట్టాలని అధికారులు కాంట్రక్టర్ కి ఆదేశాలు జారీచేశారు. మనిషి కాలి నడక తొ వెళ్లినా జారిపడుతున్నారంటే ఆ రోడ్డు నిర్మాణం పనులు ఎంత నాసిరకం ఉన్నాయో తెలుస్తుంది. సౌడు మట్టి కలిసిన మొరం ఈ రోడ్డుపైన పోయాడం వల్లనే ఈ పరిస్థితి ఏర్పడిందని అధికారులు గుర్తించారు. ఆ వంతెన పై పోసిన జిగట మట్టి వల్ల వాహనాలు


క్రైమ్ మిర్రర్

జల్లు పడితే జారుడే..! జారుడు..!

చింతల్ చెరు కల్వర్టు నిర్మాణంలో నాసిరకం మొరంతో నరకం

కల్వర్టు నిర్మాణంలో నాసిరకం మట్టి వాడిన వైనం

చిన్న జడివానకే వాహనదారులు జారిపడి సంఘటనలు అనేకం

11 Apr 2025 / Page 8
epaper.crimemirror.com



జర్రు..జర్రు.. మంటూ జారీ పోతున్నా అనవాళ్లను కూడ అధికారులు గుర్తించారు. కొంత మంది బైక్ నడిపే వారు జారిపడి ప్రమాదాల బారిన పడుతున్నారు. ఆ బంక మట్టి గట్టి పడి బైక్ ల టైర్లను సైతం కట్ చెయ్యడం వల్ల వాహన దారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. అంతేకాకుండా టైర్లు పాడు అవడంతో ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నారు. నాసి రకం మట్టి స్థానంలో నాణ్యమైన మొరంతో రోడ్డును సరి చెయ్యాలని కాంట్రాక్టర్ ని ఆదేశించారు డి ఈ రవిందర్.

## శతాబ్ది భవనంలో సామాజిక విముక్తి ప్రదాత పూలే జయంతి ఘనంగా నిర్వహించిన ప్రజాసంఘాల నాయకులు

- పూలే దంపతులకు భారత రత్న ఇవ్వాలి ? బొమ్మరాజు కృష్ణ

**నల్లకుంట, ఏప్రిల్ 11(క్రైమ్ మిర్రర్):** హైదరాబాద్ నల్లకుంట శతాబ్ది భవనంలో తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొమ్మరాజు కృష్ణ అధ్వర్యంలో శుక్రవారం మహాత్మా జ్యోతిరావు పూలే 198వ జయంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన వారిలో బీఎస్పీ సీనియర్ నాయకులు విజయ్ కుమార్, నరేందర్,శివసేన పార్టీ ప్రధాన కార్యదర్శి ఆంద్రపు సుదర్శన్,తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక, రాష్ట్ర యూత్ అధ్యక్షులు లకడంపల్లి నర్సిములు,రాష్ట్ర ఉపాధ్యక్షులు సాంబరాజు కుమార్,రాష్ట్ర అధికార ప్రతినిధి ముత్యాల నర్సింగరావు, రాష్ట్ర అధ్యక్షులు కామిగండ్ల ప్రభు దాస్,టీఆర్పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేతూరి రవి, రాష్ట్ర ఉపాధ్యక్షులు అక్కెనపల్లి గణేష్,హైదరాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ వెంకటేష్,ఉపాధ్యక్షులు మాచెర్ల అర్జున్, జిల్లా సీనియర్ నాయకులు కొట్ర సంపత్,జిల్లా వర్కింగ్ సెక్రటరీ బాలకృష్ణ, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొమ్మరాజు కృష్ణ మాట్లాడుతూ సామాజిక విముక్తి



ప్రదాత ,అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేసిన వ్యక్తి. దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులను పొందటానికి సత్యశోధక్ సమాజ్ (సొసైటీ ఆఫ్ సీకర్స్ ఆఫ్ ట్రూత్)ను ఏర్పాటు చేశారు అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసారు.ఆయన బాలికల కోసం మొదటి పాఠశాలను పూణేలో ప్రారంభించారు. అతను వితంతువుల కోసం ఒక గృహాన్ని స్థాపించారు. భారతదేశ బాలికల కోసం ఒక పాఠశాల ప్రారంభించిన మొట్టమొదటి స్థానిక భారతీయులలో మహాత్మా జ్యోతిరావు పూలే జంట ఒకటి అని వారన్నారు.

## లక్ష్మీపూర్ అంగన్వాడి కేంద్రాలలో పోషణ పక్షం కార్యక్రమం....!

**జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్):** గొల్లపల్లి మండలం లక్ష్మీపూర్ అంగన్వాడి కేంద్రాలలో పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మిల్లెట్స్ చిరుధాన్యాలు మొలకెత్తిన విత్తనాలు స్థానికంగా దొరికే ఆకుకూరలు కూరగాయల లో పోషక విలువలు ఎక్కువగా ఉంటాయని ప్రతి ఇంట్లో కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేసుకోవాలని తాజా కూరగాయలు పండ్లు ఆకుకూరలు తీసుకోవాలని గర్భిణీ స్త్రీలు ప్రతినెల క్రమం తప్పకుండా బరువు చూయించుకోవాలని ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని ఐరన్ కాల్షియం మాత్రలు అవసరం మేరకు తీసుకుంటే ఆరోగ్యవంతమైన బిడ్డలకు జన్మనిస్తారని సూపర్వైజర్ జానకి గారు తెలిపారు.గర్భిణులకు శ్రీమంతాలు ఆరు నెలల నిండిన



పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన చైల్డ్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ గారు మాట్లాడుతు బాల్య వివాహాల గురించి మాట్లాడుతూ ఆడవారికి 18 సంవత్సరాలు మగవారికి 21 సంవత్సరాలు నిండిన తర్వాతే వివాహాలు చేయాలని సూచించారు. మరియు అనాధ పిల్లల పోషణ గురించి లాగే బాల కార్మికుల సంరక్షణ గురించి1098పై తల్లులకు అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ జానకి గారు చైల్డ్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ గారు పంచాయతీ కార్యదర్శి జీవన్ గారు అంగన్వాడి టీచర్లు ఏం. స్వప్న ఎం. తిరుమల ఆశాలు రాధా, లక్ష్మి తల్లులు కిశోర బాలికలు పాల్గొన్నారు.

## నిరక్షరాస్యతను నిర్మూలించేందుకు పూలే చేసిన సేవలు మరువలేనివి: కరణం గోపి



**క్రైమ్ మిర్రర్, మల్కాజ్ గిరి:** నిరక్షరాస్యతను నిర్మూలించేందుకు మహాత్మా జ్యోతి రావు పూలే చేసిన సేవలు మరువలేనివని తెలుగుదేశం పార్టీ మల్కాజ్గిరి నియోజకవర్గ కోఆర్డినేటర్ కరణం గోపి పేర్కొన్నారు. జ్యోతిరావు పూలే 198 వ జయంతి సందర్భముగా శుక్రవారం లాలాపేటలోని పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా గోపి మాట్లాడుతూ అణగారిన కులాల అభివృద్ధికి నిరక్షరాస్యతను నిర్మూలించేందుకు ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చిన మహోన్నత వ్యక్తి జ్యోతిరావు పూలే అని కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు నేటి తరం యువత కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వగ్గు చంద్రశేఖర్, మహిళా నాయకురాలు నరసమ్మ, భాస్కర చరీ, శ్రీనివాస్ నాయుడు, వెంకటేష్ గౌడ్, శ్రీనివాస్, సత్తయ్య యాదవ్, కోటి, హేమంత పాల్గొన్నారు..

## ఐసిడిఎస్ మల్యాల ఆధ్వర్యంలో పోషణ పక్షంలో భాగంగా కార్యక్రమం....!

**జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్):** గొల్లపల్లి మండలం ఇబ్రహీం నగర్ సెక్టార్ లోని ఐసిడిఎస్ మల్యాల ఆధ్వర్యంలో పోషణ పక్షంలో భాగంగా శంకర్రావుపేట గ్రామంలో తల్లులకు వెయ్యి రోజుల ప్రాముఖ్యతను తెలియజేయడం జరిగింది గర్భస్థ దశ నుండి బిడ్డ పుట్టి రెండు సంవత్సరంల వయసు వచ్చేవరకు ఉన్న కాలాన్ని వెయ్యి రోజులు అంటారని చెప్పడం జరిగింది. చాలామంది స్త్రీలు రక్తహీనతతో బాధపడుతున్నారని పల్లీలు బెల్లం నువ్వులు బెల్ల%శీ%, స్థానికంగా లభించే ఆకుకూరలు కూరగాయలు గుడ్డు పాలు అన్ని రకాల పండ్లు తీసుకోవడం వల్ల సరైన ఆహార పద్ధతులను పాటించడం వలన రక్తహీనతకు గురికాకుండా ఉండవచ్చానే తల్లులకు తెలియజేయడం జరిగింది మహిళలకు చిరుధాన్యాల లోని పోషక విలువలను వివరించారు ప్రతి ఒక్క మహిళ సజ్జలు రాగులు కొర్రలు అండు కొర్రలు సామలు వంటి చిరుధాన్యాలు తీసుకోవడం వలన అందులో ఉన్న ఐరన్ పిండి పదార్థాలు శరీరానికి కావలసిన శక్తి అందుతుందని చిరుధాన్యాలు లో ఉన్న పోషక విలువలను తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి తల్లులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ జ్యోతి అంగన్వాడి టీచర్ హేమలత తల్లులు పిల్లలు పాల్గొన్నారు.





# మహాత్మా జ్యోతీరావు పూలే 199వ జయంతి

**చండూరు, క్రైమ్ మిర్రర్:** చండూరు మున్సిపాలిటీ గెస్ట్ హౌస్ లో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అనంత చంద్ర శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో అంటరానితనాన్ని ఖండించి, అసమానతలు లేని సమాజ నిర్మాణం కోసం కృషిచేసిన గొప్ప సంఘసంస్కర్త, నవయుగ వైతాళికుడు మహాత్మా జ్యోతీరావు పూలే 199వ జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వయించారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేష్ యాదవ్,మాజీ సర్పంచి కోడి గిరిబాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు సంకోజి బ్రహ్మం కల్లెట్ల మారయ్య, కారింగు రామ్మూర్తి, భూతరాజు దశరథ, బెల్లకొండ శేఖర్, పన్నాల లింగయ్య, ఐతరాజు మల్లేష్, బోడ వెంకటేశం,జర్నలిస్టుల యూనియన్ (ఐజేయు) నియోజకవర్గ అధ్యక్షుడు రాపోలు ప్రభాకర్,ఇరిగి శంకర్,, గందు రమాదేవి, ఇరిగి వెంకటేశం, బొమ్మగోని కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# పటిష్టంగా చేపడుతున్న బడిబాట కార్యక్రమం..




**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):** విద్యార్థులకు అక్షర జ్ఞానం నేర్పటం కోసం ప్రభుత్వాలు ఎంతగానో కృషి చేస్తున్నాయి.. దాని కోసం ఎన్నో కార్యక్రమాలను చేపడుతూ వస్తుంది.. బడిబాట కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం పకడ్బందీగా చేపడుతుంది.. ఇందులో భాగంగానే మర్రిగూడ జడ్పీహెచ్ఎస్ పాఠశాల అధ్యాపక బృందం గ్రామాలలో తిరుగుతూ, ప్రజలకు అవగాహన కల్పిస్తూ, ప్రభుత్వ పాఠశాల గొప్పతనం, ప్రభుత్వం అందిస్తున్న చేయూతను వివరించి చెబుతూ, చిన్నారుల వివరాలను నమోదు చేసుకున్నారు.. పేద మధ్య తరగతి కుటుంబాలు ప్రైవేట్ పాఠశాలలకు వారి పిల్లలను పంపిస్తూ, బట్టీ విధానమైన విద్యను అందిస్తున్నారని, తద్వారా ఆర్థికంగా నష్టపోవటమే కాకుండా నాణ్యమైన విద్యను, పిల్లలకు అందించలేకపోతున్నారని వివరించారు..ఈ కార్యక్రమంలో హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు కళా(శ్రీనివాస్, కృష్ణయ్య, నాగేంద్రమ్మ, రమాదేవి, భాగ్యలక్ష్మి, మాస బాలరాజు, లలిత, పాల్గొన్నారు..

### తిరుమలాపురం గ్రామంలో పోషక పక్షం కార్యక్రమము నిర్వహించిన ఐసిడిఎస్ సూపర్ వైజర్ జానకి...!



**జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్):** గొల్లపల్లి మండలం తిరమలాపురం గ్రామంలో పోషన పఖ్వాడ రక్తహీనత హ్యాండ్ వాష్ వెయ్యి రోజులు(1000). లో బాగంగా గర్భిణీ స్త్రీలు పాలిచ్చే తల్లులు గర్భిణీలకు బాలమైన పోషక ఆహారం అందించాలని ఆకుకూరలు పల్లి బెల్లం పాలు గుడ్లు అంగన్‌వాడీలో ఈచే ఆరోగ్య లక్ష్మి భోజనం చేయాలని వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ లలిత. లాల్ బి.అయ రజిత గర్భిణీలు తల్లులు పాల్గొన్నారు.

# అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం జ్యోతిబా పూలే ఎనలేని పోరాటం

**రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి క్యామ రాజేష్**



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి(కడ్తాల్):** అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం పోరాడిన యోధుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని ఆయన చేసిన పోరాటం ఎంతో స్పూర్తిదాయకమని రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి క్యామ రాజేష్ అన్నారు. కడ్తాల్ మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ఉపాధ్యక్షుడు షాబుద్దీన్ ఆధ్వర్యంలో శుక్రవారం పులే జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా క్యామ రాజేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. సమాజంలోని కులపరమైన వివక్షను, అన్యాయాలను రూపుమాపడానికి తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు జ్యోతిబాపూలే అన్నారు. అదేవిధంగా బాలికల విద్యను ప్రోత్సహించి మహిళల హక్కులు తేవడంలో ఎనలేని కృషిచేసిన సమతవాది అన్నారు. బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పరితపించిన మహనీయుడు అని కొనియాడారు. చదువులతోనే సమన్యాయం, అభివృద్ధి సాధ్యమని నమ్మిన మహాత్ముడు అని చెప్పుకొచ్చారు. లోక్ సభ ప్రతిపక్ష నేత శ్రీ రాహుల్ గాంధీ భారత్ జూడో యాత్రలో హామీ మేరకు బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కొరకు దేశంలో ఎన్నడు లేని విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జన, కులగణన చేపట్టి అదేవిధంగా బీసీలకు స్థానిక సంస్థలలో.. ఇతర రంగాలలో రాష్ట్రంలో 42 శాతం రిజర్వేషన్ కల్పించి బిల్లును ఆమోదింప చేశామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన బీసీల 42 శాతం బిల్లును వెంటనే పార్లమెంటులో ఆమోదింప చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని, బీజేపీ నాయకులను డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల కోసం రాజీవ్ యువ వికాసం పథకంలో రాయితీ రుణాలు ప్రకటించిందని తెలిపారు. పూలే జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించడంతో పాటు ప్రజా భవన్ పేరును ఆ మహనీయుడి జ్యోతిబాపూలే ప్రజాభవన్ పేరుగా మార్చమన్నారు. బిసి గురుకులాలు, విదేశీ విద్యానిధి పథకాలను కూడా అమలు చేస్తున్నామన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలు సాధించేలా బిసి స్టడీ సర్కిల్స్ ద్వారా ఉచిత కోచింగ్ అందిస్తున్నామని ఆయన చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రజాసంక్షేమ పాలన నడుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ నాయకుడు ఎర్రోళ్ల శ్రీకాంత్, కర్రోల రమేష్, ప్రవీణ్ గౌడ్, గంజి చంద్రశేఖర్, మొగిళ్ళ మహేష్, గోసుల మల్లేష్, ఎర్రోళ్ల మహేష్, గురిగళ్ళ కృష్ణ, రామకృష్ణ, లక్ష్మణ్, శ్రీను, శివ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

**చండూరు, క్రైమ్ మిర్రర్:** ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి నుండి 10 మంది లబ్దిదారులకు 3,63,000 వచ్చిన చెక్కులను లబ్ధిరులకు గెస్ట్ హౌస్ దగ్గర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అనంత చంద్ర శేఖర్ గౌడ్ శుక్రవారం అందించారు.

**లబ్ధిదారుల వివరాలు**

01. పంపాటి భిక్షమయ్య S/o జంగయ్య చండూరు 52,000
02. భూతరాజు అంజమ్మ S/o ముత్తయ్య చండూరు 26,000
03. కమ్మపాటి బుచ్చయ్య S/o లచ్చయ్య lachayy 36,000
04. గంట యాదమ్మ 32,000
05. కె అంజయ్య తండ్రి మారయ్య 33,000
6. షేక్ షమీనా భర్త రంజాన్ 28,000
7. కె భిక్షమయ్య తండ్రి ముత్తయ్య 40,000
8. పున్న వినోద్ తండ్రి లింగయ్య 58,000
9. కె కళావతి భర్త వెంకటేశం 31,000
10. గంట పుల్లయ్య తండ్రి పెంటయ్య 27,000



చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేష్ యాదవ్,మాజీ సర్పంచి కోడి గిరిబాబు, కాంగ్రెస్ పార్టీ నాయకుడు సంకోజి బ్రహ్మం, కల్లెట్ల మారయ్య, కారింగు రామ్మూర్తి, భూతరాజు దశరథ, బెల్లకొండ శేఖర్, పన్నాల లింగయ్య, ఐతరాజు మల్లేష్, బోడ వెంకటేశం, జర్నలిస్టుల యూనియన్ (ఐజేయు) నియోజకవర్గ అధ్యక్షుడు రాపోలు ప్రభాకర్,ఇరిగి శంకర్,, గందు రమాదేవి, ఇరిగి వెంకటేశం, బొమ్మగోని కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహావిష్కరణకి ఉప్పల వెంకటేష్ కు ఆహ్వానం

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** మండల పరిధిలోని గుండూరు గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కోసం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ను ముఖ్య అతిథిగా హాజరవ్వాలని గుండురు గ్రామస్తులు శుక్రవారం హైదరాబాదులోని తన నివాసంలో కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ నెల 14న అంబేద్కర్ జయంతి సందర్భంగా నూతన విగ్రహ ఆవిష్కరణ చేస్తున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రామచంద్రయ్య, శ్యామ్ రెడ్డి, నాగేంద్రం, మహేష్, నరసింహ, శేఖర్, పరశురాములు, రాజేందర్ తదితరులు ఉన్నారు.



# పాములపహాడ్ అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ పక్షం కార్యక్రమం

- పోషకఆహార లోపం ఉన్న వారిని గుర్తించి అవగాహన కల్పించాలి
- గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు పోషకాహారాన్ని తీసుకోవాలి
- దామచర్ల ప్రాజెక్టు సిడిపిఓ చంద్రకళ




**క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, మాడుగులపల్లి:** అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆరేళ్లలోపు చిన్నారులతో పాటు గర్భిణులు, బాలింతల్లో పోషకాహార లోపంతో బాధపడుతున్న వారిని గుర్తించి అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పోషకాహారం, ఇతర సేవలను పూర్తిగా వినియోగించుకునేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సిడిపిఓ చంద్రకళ అన్నారు.. నల్గొండ జిల్లా దామరచర్ల ప్రాజెక్టు పరిధిలో గల మాడుగులపల్లి మండలము పాములపహాడ్ గ్రామ అంగనవాడి కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన పోషణ పక్షం కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి సిడిపిఓ చంద్రకళ హాజరై మాట్లాడారు...రాష్ట్రంలో పోషకాహార లోపం లేకుండా, ఆరోగ్య తెలంగాణలో భాగంగా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోషణ పక్షాన్ని ఈ నెల 8 నుంచి 22 వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.శిశువు పుట్టినప్పటి నుంచి 1000 రోజుల వరకు గర్భిణీ స్త్రీల ఆహారము బాలింతల ఆహారము మానిటరింగ్ చెయ్యాలని సూచించారు. 7 నెలల నుండి 2 సంవత్సరాల లోపు పిల్లల తీసుకోవలసిన పోషకాహారం గురించి గర్భిణీలకు తెలియజేశారు. ఈ క్రింది పోషక విలువలు గల మిల్లెట్స్ ను పప్పులు, బెల్లం ,మునగకాయలు మునగ ఆకుకూరలు, నువ్వులు, ఖర్జూరము, గుడ్లు ,పాలు ఎక్కువగా తల్లులు, పిల్లలు తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్స్ రజినీ, నాగమణి, పరిమి, ప్రైమరీ స్కూల్ టీచర్స్ కరుణాకర్, గణిత, సంధ్యారాణి, సంఘ బంధం వివో లు యాదమ్మ, ఉష ,అంగన్వాడీ టీచర్స్ లక్ష్మి, జయమ్మ, సరిత, రోజా, లలిత, ఆయాలు వసంత, నీలమ్మ తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

- మాజీ మంత్రి చిత్తరంజన్ దాస్




**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు చేయాలని, ఆయన అడుగుజాడల్లో నడుస్తూ ఆదర్శప్రాయాలు కావాలని మాజీ మంత్రి చిత్తరంజన్ దాస్ అన్నారు. బీసీ సబ్ ప్లాన్ సాధన కమిటీ కల్వకుర్తి అధ్యక్షుడు మేకల రాజేందర్ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి వేడుకలను పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయం ముందు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి చిత్తరంజన్ దాస్ హాజరై మాట్లాడారు. బీసీలందరూ సంఘటితం అయితేనే అభివృద్ధి సాధ్యమని ఆయన పిలుపునిచ్చారు. జ్యోతిరావు పూలే జయంతిని సందర్భంగా ప్రభుత్వం అధికారికంగా చేయాలని, ఈరోజు ప్రభుత్వం హాలిడే ప్రకటించాలని, హైదరాబాదులో జ్యోతిరావు పూలే ప్రజా భవన్ ఎదుట మహాత్మ పూలే విగ్రహం నెలకొల్పాలని అన్నారు. రూ.20 వేల కోట్లతో బీసీలకు సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సబ్ ప్లాన్ సాధన కమిటీ ముఖ్య సలహాదారు ఆనంద్ కుమార్, దుర్గా ప్రసాద్, గంగాధర్ చారి, కరెంట్ రాజు, కార్యదర్శి గోపాల్, బీజేపీ నాయకులు రాంగోపాల్ రెడ్డి, బాబి, నరేష్ , శేఖర్ రెడ్డి, కృష్ణ గౌడ్, కాంగ్రెస్ నాయకులు విజయ్ కుమార్ రెడ్డి శ్రీకాంత్ రెడ్డి, శేఖర్ సైదులు యాదవ్, రేష్మ, బీసీ సంక్షేమ సంఘం పెద్ద యాదవ్, బిసి నాయకులు ధరమోని గణేష్, శ్రీనివాస్ యాదవ్, బీఎస్పీ నాయకులు గడ్డమీద వెంకటయ్య, అంజి, టిఆర్ఎస్ నాయకులు మల్లేష్, మేదర సంఘం, ముదిరాజ్ సంఘం స్వర్ణ కార సంఘం, విశ్వకర్మ సంఘం, పద్మశాలి సంఘం, రజక సంఘం, సగర సంగం, ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ , ఆర్టీసీ ఎంప్లాయిస్, స్వేరోస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వట్టిపల్లి బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులుగా పందుల రవి..

**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):** మండలంలోని వట్టిపల్లి బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులుగా పందుల రవి, ఉపాధ్యక్షులుగా దగ్గుల నర్సింహను ఆ పార్టీ నేతలు నియమించారు.. ఈ సందర్భంగా ఎన్నికైన ఇరువురు మాట్లాడుతూ, బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని, నాయకత్వం చెప్పిన మార్గంలో నడుస్తూ, కార్యకర్తలను కలుపుకొనిపోతానన్నారు.. తమపై నమ్మకంతో పార్టీ బాధ్యతలు అప్పగించి వారికి వారు కృతజ్ఞతలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి మెండు మోహన్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఎడ్ల శ్రీరాములు, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు సత్తిరెడ్డి, నీల శంకర్, గుడి చైర్మన్ బిక్షం, నాయకులు నర్సిరెడ్డి, మొగుతాల ముత్యాలు తదితరులు పాల్గొన్నారు..



# నాంపల్లిలో ఘనంగా మహాత్మ జ్యోతిబా పూలే జయంతి

- స్వేరో స్టూడెంట్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఆకుల పల్లి నరేష్



**క్రైమ్ మిర్రర్, నాంపల్లి:** నాంపల్లి మండల కేంద్రంలో శుక్ర వారం స్వేరో స్టూడెంట్స్ యూనియన్ నల్లగొండ జిల్లా అద్యక్షుడు ఆకుల పల్లి నరేష్ ఆద్వర్యంలో మహాత్మ జ్యోతిబా పూలే జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మహాత్మ జ్యోతిబా పూలే గొప్ప సంఘసంస్కరణ కర్త, బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి కొరకు పాటు పడ్డారు అని, పేదలకు మిషనరీస్ ద్వారా అందని ద్రాక్షలా ఉన్న విధ్య ను అందించారని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో దామెర మాజీ సర్పంచ్ దామెర యాదగిరి ఉపాద్యాయులు గాదేపాక వేలాద్రి, తిరుమణి శ్రీను కార్యక్రమంలో పి.పి.ఎల్ జిల్లా అధ్యక్షుడు ఆకుల పల్లి శ్రీను,బక్క అమరేందర్, ఏదుల్ల గిరి,మాజీ సర్పంచ్ అంజయ్య, పూల యాదగిరి ప్రవీణ్, కోటేష్, నాగర్జున, సైదులు, బాలరాజు పాల్గొన్నారు.


# కల్వకుర్తి హనుమాన్ దేవాలయంలో ఉప్పల వెంకటేష్ ప్రత్యేక పూజలు

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** పట్టణంలోని హనుమాన్ దేవాలయంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ రాచోటి శ్రీశైలం, డిసిసి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా, పిఎసిఎస్ చైర్మన్ తలసాని జనార్దన్ రెడ్డి, కార్మిక సంఘం అధ్యక్షుడు సూర్యప్రకాష్ రావు, ఆలయ చైర్మన్ చింతల వెంకటరెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కొమ్ము శ్రీనివాస్ యాదవ్, తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు దారమోని గణేష్, భగత్ సింగ్, వెంకటేష్, సత్యం, కిష్టయ్య, రాజు ,ఉప సర్పంచ్లు ఖాజా, శ్రీను నాయక్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



## సన్నబియ్యం ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుంది...!

- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మేడిపల్లి వెంకటయ్య...!
- యావపూర్ గ్రామంలో సన్నబియ్యం కార్యక్రమాన్ని ప్రారంభం..!



**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న నిరుపేదలందరికీ ఉచితంగా సన్నబియ్యం పంపిణీ చేస్తున్న ఘనత ముమ్మాటికీ కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మేడిపల్లి వెంకటయ్య అన్నారు.శుక్రవారం నవాబుపేట మండలం యావపూర్ గ్రామంలో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మండల నాయకులు,గ్రామస్తులతో కలిసి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మేడిపల్లి వెంకటయ్య ప్రారంభించి మాట్లాడారు.దేశంలోనే సన్న బియ్యం ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం, ప్రజా ప్రభుత్వం అని,రాష్ట్రంలో ప్రతి పేద,మధ్యతరగతి కుటుంబాలకు న్యాయం జరిగే విధంగా ఈరోజు ప్రజా ప్రభుత్వం ముందుకు వెళ్తుంది అనడానికి నిదర్శనం అని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం మెనిఫెస్టోలో లేని పథకాన్ని సీఎం రేవంత్ ప్రారంభించారని తెలి పారు.గత ప్రభుత్వాలు పేదల అభివృద్ధికి కృషి చేయలేదని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి,ఎంపీటీసీ ఏక్బాల్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు తలారి శేఖర్,అశోక్, లక్ష్మణ్,మల్లయ్య,, సంజీవులు, ఉషయ్య, మహేందర్ రెడ్డి, గ్రామస్తులు రామచంద్రయ్య, త్యాగరాజు, పుల్లయ్య, డీలర్ బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం ఘనంగా పూలే జయంతి వేడుకలు

- కవి బుక్కా సత్యనారాయణ కు ఘన సన్మానం



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** మహాత్మా జ్యోతిబాపూలే జయంతి సందర్భంగా గెస్ట్ హౌస్ దగ్గర జ్యోతిబాపూలే విగ్రహానికి పూల మాలలు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నంది పురస్కారం అనుకున్న ప్రముఖ కవి బుక్క సత్యనారాయణ ను బీసీ సంఘం నేతలు పలువురు శాలవతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మహాత్మ జ్యోతిబాపూలే ఐడియాలజీ సొసైటీ వేల్పూరి విజయ్ కుమార్ వ్యవస్థాపక అధ్యక్షులు కత్తి నెహ్రూ వల్లపు సోమరాజు కన్వీనర్ మల్లెల లక్ష్మీపతి కర్నే రామారావు గన్నోజు గోవిందమ్మ దామల్ల జయ మామిడాల ఝాన్సీ ఆకారపు కృష్ణవేణి ఎండి బజార్ సాహెబ్ బత్తుల గోపాల్ ముఖ్యఅతిథిగా విచ్చేసిన జూలూరి గౌరీ శంకర్ చేతుల మీదుగా కవి బుక్కా ను ఘనంగా సత్కరించారు.

## విజయవంతంగా ముగిసిన ఉచిత వైద్య శిబిరం

**ఖమ్మం(క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** ఖమ్మం జిల్లా ఏన్కూరు మండలం కొత్త మేడిపల్లి గ్రామంలో పీటర్ నాయక్ చారిటబుల్ ట్రస్ట్ – ఆశ్రయం హ్యాండ్ ఆఫ్ హెూప్ ఆధ్వర్యంలో తలపెట్టిన ఉచిత వైద్య శిబిరం ద్వారా స్థానిక కొత్త మేడేపల్లి కోయ సామాజిక ప్రజలు 180 మందికి వైద్య పరీక్షలు చేసి అందరికి ఉచితంగా మెడిసిన్ పంపిణి చేశారు.ఈ నేపథ్యంలో ఆశ్రయం హ్యాండ్ ఆఫ్ హెూప్ డైరెక్టర్ జయరాజ్ మాట్లాడుతూ కొత్తమేడేపల్లి ప్రజలకు వైద్య సేవలు అందించడం చాలా సంతోషంగా ఉందని ఈ గ్రామానికి మేము రావడానికి మూలకారణమైన పీటర్ నాయక్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డా. పీటర్ నాయక్ లకావత్ మరియు వారికి అన్ని విధాలుగా సహకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన సికె న్యూస్ చైర్మన్ భూక్యా ఉపేందర్ కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పీటర్ నాయక్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డా. పీటర్ నాయక్ మాట్లాడుతూ అడిగిన వెంటనే వచ్చిన హ్యాండ్ ఆఫ్ హెూప్ డైరెక్టర్ జయరాజ్ గారికి మరియు వైద్య బృందానికి పీటర్ నాయక్ చారిటబుల్ ట్రస్ట్ తరుపున కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో హ్యాండ్ ఆఫ్ హెూప్ డైరెక్టర్ జయరాజ్ పీటర్ నాయక్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డా. పీటర్ నాయక్ లకావత్ జాన్ లకావత్ సికె న్యూస్ చైర్మన్ భూక్యా ఉపేందర్ భూక్యా లక్ష్మి, సికె. న్యూస్ స్టాఫ్ మౌనిక బాలు తదితరులు పాల్గొన్నారు.




## మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

- గుండాల మండలంలో మహాత్మ జ్యోతిరావుపూలే జయంతి వేడుకలు





**గుండాల క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా:**:గుండాల మండలంలోని వివిధ గ్రామాలతో పాటు గుండాల మండల కేంద్రంలో మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలను గుండాల మండల కేంద్రంలోని నూతన విగ్రహ నిర్మాణం కోసం సిద్ధమైన వేదిక వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఎండి ఖలీల్ మాట్లాడుతూ ఇలాంటి మహనీయుల విగ్రహాలను ప్రతి గ్రామంలో స్థాపించి మహనీయులు చేసిన పోరాటాలను కార్యక్రమాలను ప్రజల వద్దకు తీసుకువెళ్లి ప్రజలను చైతన్య పరచవలసిన బాధ్యత మనందరిపై ఉందని ఆనాడు ప్రజలకు అవగాహన లేక ప్రతి కుటుంబంలో బానిస బతుకును బతికిన ప్రజలను ప్రతి కుటుంబంలో విద్య అందించి ప్రతి వ్యక్తిని చైతన్యపరిచిన వ్యక్తులు జ్యోతిరావు పూలే ఆశయాలను నేటి సమాజాన్ని తెలియజేయవలసిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో కన్స్యూమర్ ఫోరం ప్రెసిడెంట్ ఆవుల సురేందర్ పద్మశాలి కుల సంఘ యాదాద్రి జిల్లా కార్యదర్శి పగడాల అంబదాసు ఆదికిషన్ సూదగాని రామచంద్రయ్య గౌడ్ మాజీ సర్పంచులు జంపాల కొమరయ్య కోడెల యాదగిరి తదితరులు పాల్గొన్నారు

## మర్రిగూడ మండల కేంద్రంలో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం..



**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):** మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు, మర్రిగూడ మండల కేంద్రంలో రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయుటకు, పిఎసిఎస్, ఐకెపి ఆధ్వర్యంలో కొనుగోలు సెంటర్ ను శుక్రవారం ఏర్పాటు చేసారు.. ఈ సెంటర్ ను ఎంపీడీఓ జి.మునయ్య, తహసీల్దార్ బక్క శ్రీనివాస్, మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలుసంజీవరెడ్డి, మాల్ మార్కెట్ వైస్ చైర్మన్ నక్క శ్రీనివాస్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ మర్రిగూడ మండల అధ్యక్షులు రామదాసు శ్రీనివాస్ ల చేతుల మీదుగా ఐకెపి సెంటర్ ను ప్రారంభించారు.. రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రంను సద్వినియోగం చేసుకోవాలని, దళారులను ఆశ్రయించి మోసపోవద్దని వారు కోరారు.. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను తాలు, మట్టి పెల్లలు, లేకుండా వడ్లు ఆరబెట్టుకుని తీసుకువచ్చి, ఏ గ్రేడ్ రకం 2320 రూపాయల మద్దతు ధర పొందాలని, క్వింటా సన్నబియ్యానికి 500 రూపాయలను ప్రభుత్వం బోనస్ గా అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెన్నమనేని రవీందర్ రావు, మాజీ జడ్పీటీసీలు పాశం సురేందర్ రెడ్డి, మేతరీ యాదయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి అనిల్ రెడ్డి, మాల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గంట మల్లేష్ , పాక్స్ డైరెక్టర్ బాయికడి కొండల్, మాజీ సర్పంచ్ లు, కుంభం శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ రమావత్ బీమానాయక్, వెంకటంపేట బాలయ్య, ఎర్రుల శ్రీశైలం, గ్రామశాఖ అధ్యక్షులు పొనుగోటి శేఖర్, సలవోజు బిక్షమాచారి, మండల నాయకులు ఎలిమినేటి సత్తిరెడ్డి, మాతంగి నవీన్, సీత యాదయ్య, నీల యాదయ్య, ఎండీ ఇబ్రహీం, మేతరీ శంకర్, మాధగోని శ్రీనివాస్, గ్యార వెంకటేష్, గ్యార యాదయ్య, ఎడ్ల ముత్తయ్య, పల్లె మల్లేష్, వెంకటరెడ్డి, రైతులు చెరుకు శ్రీరాములు గౌడ్, ఏఓ సుహాస్, ఏఈవో విజయ్, ఏపీఎం వెంకటేష్, సీసీలు, సంఘబంధం అధ్యక్షురాలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొంగులేటిని కలిసిన వాజేడు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

**- మండల అభివృద్ధి కొరకు పలు సమస్యలపై వినతి పత్రం అందజేత**



**వాజేడు, ఏప్రిల్ 11, క్రైమ్ మిర్రర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని ములుగు జిల్లా వాజేడు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల అభివృద్ధికి సహకరించాలంటూ పలు సమస్యలపై శుక్రవారం వినతి పత్రాలను అందజేశారు. వాజేడు మండలకేంద్రంలో ఉన్నటువంటి జూనియర్ కళాశాల శిథిలావస్థకు చేరి ప్రమాద భరితంగా ఉందని దానిని వెంటనే కూల్చివేసి దాని స్థానంలో కొత్త భవన నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని కోరారు. అదేవిధంగా ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల కళాశాలను వాజేడు నుండి ములుగు వెంకటాపూర్ మండలానికి తరలించేందుకు అధికారులు సిద్ధంగా ఉన్నారని, ఆ కళాశాల తరలింపును నిలుపుదల చేసి ఏజెన్సీ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం కోసం ఈ ప్రాంతంలోనే కొనసాగించాలని వినతి పత్రం అందజేశారు. అలాగే వాజేడు మండల కేంద్రంలో ఉన్నటువంటి మండల పరిషత్ కార్యాలయాన్ని స్వార్థ బుద్ధితో ఇక్కడి ప్రభుత్వ అధికారులు వేరే ప్రాంతానికి తరలించేందుకు ప్రయత్నం చేస్తున్నారని మండల పరిషత్ కార్యాలయాన్ని మండల కేంద్రంలోనే నిర్మించే విధంగా ఆదేశాలు జారీ చేయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కోరుతూ వాజేడు మండల కాంగ్రెస్ పార్టీ తరపున వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దంతులూరి విశ్వనాథ ప్రసాద్ రాజు, కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు కాకర్లపూడి కళ్యాణ్, వాజేడు సొసైటీ ఉపాధ్యక్షుడు జగన్నాథరాజు, నాగారం మాజీ సర్పంచ్ తల్లడి ఆదినారాయణ, కాంగ్రెస్ నాయకులు పోలూరి వేణు, గొడుగులూరి మోహన్ రావు, తల్లడి నానబాబు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మా జ్యోతి రావు ఫూలే జయంతి



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం వెలిమినేడు గ్రామం లో సి పి ఎం పార్టీ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతి రావు ఫూలే జయంతి ని నిర్వహించడం జరిగింది. ముందుగా జ్యోతి రావు ఫూలే చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మల్లం మహేష్ మాట్లాడుతూ మహాత్మా జ్యోతి రావు ఫూలే తొలి తరం సంఘ సంస్కార్త అన్ని ఆ రోజులో మహిళలకు చిన్న వయస్సులో పెద్ద వయస్సు వారితో పెళ్లిళ్లు చేయడంతో వింతతులుగా మారె వారని అట్లాంటి వారిని చేరదీసి తన భార్య సావిత్రి భాయి ఫూలే తో కలిసి చదువు చేపించి వారు నిలబడే విధంగా చేసేవారు, వింతతు పునరవివాహాలను చేసేవారు అది తట్టుకోలేని మనువాదులు జ్యోతి రావు ఫూలే, సావిత్రి బాయి ఫూలే పై దాడులు చేసేవారు. స్త్రీ స్వేచ్ఛ కోరుకునేవారు. అణగారిన వర్గాల అభివృద్ధి కోసం పాటు పడిన మహనీయులు జ్యోతి రావు ఫూలే గారనారు.నేటి కాలంలో కూడ కుల వివక్షత ప్రతిఘంటానా చేసినందుకు ప్రతి ఏటా 1000 పైగా చంపబడరు సంవత్సరానికి 50000దాడులకు గురి అవుతున్నారు.దళిత, గిరిజనలపై దాడులు, హత్యలు, అత్యాచారాలు పెరిగాయి.బి సి లకు 42శాతం రిజర్వేషన్ అమలు చేయాలనీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ లో బిల్ పెట్టి కేంద్రానికి పంపిస్తే దాని అమలు చేయడానికి బీజేపీ పూనుకోవడం లేదన్నారు సామజిక న్యాయంని బీజేపీ పూర్తిగా వ్యతిరేకిస్తుంది. ప్రభుత్వ రంగా సంస్థలను ప్రైవేట్ పరం చేస్తూ, ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ లు అమలు చేయడం లేదు. కేంద్రంతో పాటు రాష్ట్రం కూడ ఎస్సి, ఎస్ టీ, బీసీ లకు బడ్జెట్ లో సరియైన నిధులు కోటాయించడం లేదు. భవిష్యత్తు లో సామజిక న్యాయం కోసం జరిగే సభలు, ప్రదర్శనలు సదస్సు లో ప్రజలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలనీ కోరారు ఈ కార్యక్రమం లో సిపిఎం పార్టీ 1శాఖ కార్యదర్శి ఆరూరి దుర్గయ్య, సహాయ కార్యదర్శి ఆడెపు రమేష్, 3వ శాఖ కార్యదర్శి సురకంటి మోహనరెడ్డి, ఆరూరి శంబయ్య,దేశబోయిన లింగస్వామి,దేశబోయిన నర్సింహా, ఎరుకొండ బసవయ్య,గోలి సాయి కిరణ్, గోలి నరసింహ, చిర్రగోని లింగయ్య, సురకంటి రాంరెడ్డి, నర్సిరెడ్డి, యాదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# జడల యశిల్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందజేత

**భువనగిరి రూరల్ క్రైమ్ మిర్రర్:** భువనగిరి మండలం నాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన సాయికృష్ణ విధ్యుత్ పమాదానానికి గురై మృతి చెందాడు. విషయం తెలుసుకున్న జె వై జి ఫౌండేషన్ అధినేత జడల యాశిల్ గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున సాయికృష్ణ కుటుంబ సభ్యులకు తనవంతు ఆర్థిక సహాయంగా 5వేలు రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో చింతల దేవేందర్ గౌడ్, చుక్క శ్రావణ్, చుక్క సురేందర్, చుక్క చిన్న, చుక్క గణేష్, జిట్ట ప్రశాంత్ రెడ్డి, చింతల రాజేందర్ గౌడ్, వనగంటి భాస్కర్ యాదవ్, చుక్క నాగరాజు, చుక్క సునీల్, బోయ శ్రవణ్, చుక్క హరిబాబు, షేక్ సైదులు తదితరులు పాల్గోన్నారు

# అంబేద్కర్ విగ్రహ నిర్మాణ పనులను నిలిపివేయాలి -కలెక్టర్ ఇలా త్రిపాఠి

**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):** మండలంలోని మేటిచందాపురం గ్రామంలో రెండు వర్గాలుగా మారి, రెండు చోట్ల డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహ నిర్మాణానికి నాయకులు పూనుకున్నారు.. కాంగ్రెస్ వర్సెస్ బిఆర్ఎస్ గా మారిన వర్గ పోరులో లాఅండ్ఆర్డర్ కి ఇబ్బంది కలిగేలా వాతావరణం కనపడుతుంది..! ఒక వర్గం శంకుస్థాపన వద్దే పనులు ఉండగా, మరో వర్గం పనులు ప్రారంభం అయ్యాయి.. ఈ నేపథ్యంలో మాజీ సర్పంచ్ నల్లగొండ జిల్లా కలెక్టర్ కి అనుమతి కోసం దరఖాస్తు చెయ్యగా కలెక్టర్ ఇలా త్రిపాఠి అనుమతులు ఇవ్వలేదు.. అట్టి పనులను నిలిపివెయ్యాలని అధికారులను ఆదేశించడంతో గ్రామంలో ఈ అంశం చర్చనీయంశంగా మారింది.. ఈ అంశంపై మర్రిగూడ తహసీల్దార్ శ్రీనివాస్, ఎస్ఐ కృష్ణా రెడ్డి లు కలిసి గ్రామాన్ని సందర్శించారు.. ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా, పనులు జరగకుండా వచ్చిన ఉత్తర్వులను బేకాతరు చెయ్యకుండా చూస్తున్నామని తహసీల్దార్ శ్రీనివాస్ అన్నారు.. నిజానికి ఈ జాయింట్ గ్రామాలలో సందు దొరికితే చాలు రాజకీయ ఘర్షణలు జరుగుతూనే ఉంటాయి..

# అంబేద్కర్ జయంతి పవిత్రతను కాపాడాలి.

**ఏప్రిల్ 14న రాష్ట్రవ్యాప్తంగా మద్యం అమ్మకాలను నిలిపివేయాలి.**

**డా,,బీ.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా ఉత్సవాలు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రాంతాల్లో రాష్ట్ర ప్రభుత్వం ఘనం గా ఏర్పాటు చేయాలి**

**దళిత చైతన్య వేదిక వ్యవస్థాపక (డీసీవీ) రాష్ట్ర అధ్యక్షులు ఉక్కుల అశోక్.**

**ఎల్బీనగర్, ఏప్రిల్ 11(క్రైమ్ మిర్రర్):** అంబేద్కర్ జయంతి నాడు రాష్ట్రంలోని మద్యంషాపులు ,బెల్ట్ షాపుల్లో అమ్మకాలను నిషేధించాలని దళిత చైతన్య వేదిక (డీసీవీ) రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఉక్కుల అశోక్ డిమాండ్ చేశారు.ఏటా ఏప్రిల్ 14న జరుపుకునే అంబేద్కర్ జయంతి కార్యక్రమం నిర్వహణలో భాగంగా ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో ఉక్కుల అశోక్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి పవిత్రతను కాపాడటంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడాన్ని విమర్శించారు. "అంబేద్కర్ జయంతి కేవలం ఒక వేడుక కాదు, ఆత్మపరిశీలన చేసుకునే రోజు అని అజ్ఞానాంధకారాన్ని వదిలి నవసమాజ స్థాపనకు ముందడుగు వేయాల్సిన రోజు అని అన్నారు.డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ మద్యపానానికి వ్యతిరేకంగా బలమైన అభిప్రాయాలను వ్యక్తం చేశారని ముఖ్యంగా సామాజిక సంస్కరణ, అణగారిన వర్గాల అభ్యున్నతి కి సామాజిక దుష్ప్రవర్తనగా ఉన్న మద్యపానాన్ని నిషేదించాలని సూచించారని , దళిత, శ్రామిక వర్గ వర్గాలకు హాని కలిగించే ప్రధాన సామాజిక దుష్ప్రవర్తనలలో అంబేద్కర్ మద్యపానాన్ని ఒకటిగా చూశారని ఇది పేదరికం, గృహ హింస మరియు సామాజిక అధోకరణానికి దోహదపడనుందని ఆనాడే అంబెడ్కర్ మద్యాన్ని వ్యతిరేకించారని అన్నారు.కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు విధానాలు,సంస్కరణలను రూపొందిస్తున్నప్పుడు, అంబేద్కర్ నిషేధ ఆలోచనకు మద్దతు ఇచ్చారని , ఆత్మగౌరవం, సామాజిక సాధికారత వైపు ఒక అడుగుగా దళిత సంఘాలు మద్యపానాన్ని మానేయాలని ఆయన ప్రోత్సహించారని అన్నారు.అణగారిన తరగతుల సమాఖ్య కార్యకలాపాల సమయంలో, అంబేద్కర్ మరియు అతని అనుచరులు తరచుగా మద్యానికి వ్యతిరేకంగా ఉద్యమాలను ప్రోత్సహించారని , ప్రజలు హేతుబద్ధమైన, ఆరోగ్యకరమైన జీవనశైలిని అవలంబించాలని కోరారు.అంబెద్కర్ అనేక ప్రసంగాలలో, మద్యం మనస్సు, శరీరాన్ని బలహీనపరుస్తుందని మరియు సమాజంలో ఎదగాలనుకునే వారు అలాంటి విధ్వంసక అలవాట్లను వదిలివేయాలని అంబేద్కర్ సూచించారని అన్నారు. కాబట్టి, అంబేద్కర్ జయంతి నాడు మద్యం విక్రయాలు నిలిపివేసి అంబెద్కర్ ఆలోచనలకు గౌరవాన్ని ఇచ్చి అంబెద్కర్ జయంతి పవిత్రతను కాపాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.





## ప్రింటు, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

**జగద్గిరిగుట్ట లో తెలంగాణ జర్నలిస్టుల సమ్మేళనం పోస్టర్ ఆవిష్కరణ**

**కుత్బుల్లాపూర్ (క్రైమ్ మిర్రర్):** జగద్గిరిగుట్ట జనగామ లో అంబేద్కర్ విగ్రహం వద్ద శుక్రవారం తెలంగాణ జర్నలిస్టుల సమ్మేళనం పోస్టర్ను ఆవిష్కరించారు. ఓ ఏప్రిల్ 13వ తేదీ న సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో ఏర్పాటుచేసిన జర్నలిస్టుల సమ్మేళనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ జర్నలిస్టు ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు మోహన్ బైరాగి, సిపిఐ రాష్ట్ర నాయకులు ఉమా మహేష్, సీనియర్ జర్నలిస్ట్ యాకన్నా, డిజిటల్ మీడియా జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కే రాజేంద్ర ప్రసాద్, తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో క్రియాశీలక పాత్ర పోషించిన జర్నలిస్టుల పరిస్థితి నేడు ఆగమ్యగోచరంగా మారిందని,తెలంగాణ ఉద్యమంలో జర్నలి స్టులు వార్తలు రాసి ఉద్యమాన్ని ప్రపంచానికి చాటి చెప్పారని తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న జర్నలి స్టులతో పాటు, ఉద్యమ వార్తలు రాసిన జర్నలిస్టులను ఉద్యమకారులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రింట్, ఎలక్ట్రానిక్, ఫోటో, వీడియో, డెస్క్ జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. తెలంగాణ జర్నలిస్టుల సమ్మేళనం కార్యక్రమం కు ఫోటో, వీడియో,ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా జర్నలిస్టులు పెద్ద ఎత్తున పాల్గొని విజయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో డప్పు రామస్వామి, వెంకట్, దుర్గ ప్రసాద్, శ్రవణ్, రాజిరెడ్డి, తలశిల యుగంధర్, ఎస్ ప్రభాకర్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిబాఫూలే

**- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య**

**- పూలే జయంతి సందర్భంగా పూలే విగ్రహానికి నివాళు లర్పించిన ఎమ్మెల్యే**

**చేవెళ్ల (క్రైమ్ మిర్రర్):** బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేసిన మహనీయుడు మహాత్మ జ్యోతిబాపూలే అని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. శుక్రవారం పూలే 198వ జయంతి సందర్భంగా చేవెళ్ల పట్టణంలోని జ్యోతిబాపూలే విగ్రహానికి స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... మహాత్మ జ్యోతిబాపూలే గొప్ప సంఘసంస్కర్త అని ఆయన బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని కొనియాడారు. పూలే సామాజిక కట్టుబాట్లను ఎదిరించి కుల వ్యవస్థ నిర్మూలించేందుకు కృషి చేశారన్నారు. మహిళల అభ్యున్నతికి అహర్నిశలు శ్రమించిన గొప్ప మానవతావాది మహాత్మ పూలే అన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, ముడిమ్యాల పిఏసిఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి, మర్పల్లి కృష్ణారెడ్డి, పామెన మాజీ సర్పంచ్ దవాల్గారి గోపాల్ రెడ్డి, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మంగలి యాదగిరి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జనార్ధన్, మాజీ సర్పంచ్ శేరి శివారెడ్డి, మద్దెల చింటూ, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.



## పెగాసిస్టమ్స్, సుశేన ఫౌండేషన్ ఆధ్వర్యంలో ధాత్రి మదర్స్ మిల్క్ బ్యాంక్ ప్రారంభం

- **తెలంగాణలో శిశు మరణాలు తగ్గించడమే లక్ష్యం**



**శేరిలింగంపల్లి,(క్రైమ్ మిర్రర్):** తెలంగాణలో శిశు మరణాలు తగ్గించడమే లక్ష్యంగా ది ఎంటర్ప్రైజ్ ట్రాన్స్ఫర్మేషన్ కంపెనీ పెగాసిస్టమ్స్, సుశేన హెల్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహబూబ్నగర్ జిల్లా ప్రభుత్వ జనరల్ హాస్పిటల్లో ఆధునిక సౌకర్యాలతో కూడిన ధాత్రి మదర్స్ మిల్క్ బ్యాంక్, సమగ్ర లాక్టేషన్ మేనేజ్మెంట్ సెంటర్ (సీఎల్ఎంసీ)' ను ప్రారంభించారు. ఇవి పెగాసిస్టమ్స్ కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) కింద ఏర్పాటు చేశారు. పెగా ఇండియా సీనియర్ వైస్ ప్రెసిడెంట్, మేనేజింగ్ డైరెక్టర్ దీపక్ విశ్వేశ్వరయ్య, సీఎస్ఆర్ అధిపతి ధరణికోట సుయోధన్ నేతృత్వంలో ఇవి పురుడుపోసుకున్నాయి. తెలంగాణలో శిశు మరణాలు తగ్గించడంలోనూ, శిశు ఆరోగ్యాన్ని మెరుగుపర్చ డంలోనూ ఒక ముఖ్యమైన ముందడుగుగా చెప్పవచ్చు. ఈ మహత్తర లక్ష్యం కోసం పెగాసిస్టమ్స్ ఇండియా సుశేన హెల్త్ ఫౌండేషన్ తో కలిసి పని చేస్తుంది. ఇది దేశవ్యాప్తంగా ప్రజారోగ్యం కోసం పని చేస్తున్న లాభాపేక్షలేని సంస్థ. ఈ భాగస్వామ్యంతో పెగా కంపెనీ ఈ ప్రాజెక్ట్కు జ్ఞాన సహాయం, అమలు చేయడంలో సహాయం చేయనుంది. ఈ సందర్భంగా సుశేన హెల్త్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, కార్యదర్శి డాక్టర్ సంతోష్ కుమార్ క్రాలేటి మాట్లాడుతూ దేశంలో అందరికి సమాన ఆరోగ్య సంరక్షణ అందించాలన్న లక్ష్యానికి కట్టుబడి ఉన్నామన్నారు. ప్రతి శిశువు ఆరోగ్యంగా జన్మించడం, ఎదగడం అనే హక్కును కలిగి ఉండాలని కోరుకుంటున్నానని తెలిపారు. పెగాసిస్టమ్స్, ప్రయాస్ టీమ్తో కలసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం ఒక గొప్ప ముందడుగు అన్నారు. ఈ ప్రయత్నం బలహీన స్థితిలో ఉన్న శిశువులకు మద్దతు ఇవ్వడమే కాదని, తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ ఆరోగ్య వ్యవస్థను బలోపేతం చేయడం కూడా అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ సంపత్ కుమార్ సింగ్, ఆరోగ్య సంరక్షణ నిపుణులు, విధాన నిర్ణేతలు, కమ్యూనిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన మహనీయుడు మహాత్మ జ్యోతిరావ్ పూలే





- **దామోదర్ రాజనర్సింహ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి**
- **మహిళా విద్యకు ఆద్యుడు పూలే.**
- **సంగారెడ్డిలో ఘనంగా మహాత్మా జ్యోతి రావ్ పూలే 199వ జయంతి వేడుకలు**

**సంగారెడ్డి , (క్రైమ్ మిర్రర్):** అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడిన మహనీయుడు మహాత్మా జ్యోతి రావ్ పూలే అని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. శుక్రవారం మహాత్మ జ్యోతి రావ్ పూలే 199వ జయంతి నీ పురస్కరించుకొని సంగారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం సమీపంలో ఉన్న మహాత్మ జ్యోతి రావ్ పూలే విగ్రహానికి టీజీఐఐసీ నిర్మల జగ్గారెడ్డి, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ లతో కలిసి పూలమాలలు వేసి ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. మహాత్మ జ్యోతి రావు పూలే సమాజంలో అన్నగారిన వర్గాలు అభ్యున్నతికి జీవితాన్ని అంకితం ఇచ్చిన మహా నాయకుడు అన్నారు. ఆయన ఆడపిల్లల చదువు కోసం తన జీవితాన్ని అంకితం చేశాడన్నారు. సత్యశోధక సమాజం ద్వారా నిరుపేదలకు వివాహాలు జరిపించాడన్నారు. ఎన్నో పాఠశాలలు వసతి గృహాల ద్వారా అనేకమంది విద్యార్థులు జీవితాల్లో వెలుగును నింపిన మహనీయుడు అన్నారు మహిళా విద్యకు ఆంధ్రుడు పూలే అన్నారు ఆయన చూపిన మార్గమే ఈనాటి అభివృద్ధికి మూలాధారంగా నిలుస్తుంది అన్నారు. సత్యమేవ జయతే నినాదంతో సమ సమాజ నిర్మాణం కోసం పాటుపడిన మహనీయుడు మహాత్మ జ్యోతి రావ్ పూలే అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు చంద్రశేఖర్, మాధురి, వివిధ శాఖల జిల్లా అధికారులు ,కుల సంఘాల ప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు.






## సీఐటీయూ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతి భా పూలే జయంతి

- మహనీయుల ఆయశాలకోసం పని ప్రతి కార్మికులు కృషి చెయ్యాలి
- సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్

**కూకట్ పల్లి, (క్రైమ్ మిర్రర్):** కూకట్ పల్లి నియోజకవర్గం లో మహనీయులు మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి సందర్బంగా సీఐటీయూ ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు. ఈ నివాళి కార్యక్రమం లో ఆశ వర్కర్స్ యూనియన్ నాయకురాలు స్వాతి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ పాల్గొని అయన మాట్లాడుతూ దేశంలో మనిషినీ మనిషిగా చూడాలని కోరుకున్నాడు. దేశం లో సామాజిక న్యాయం కావాలని కోరుకున్న గొప్ప వ్యక్తి మహాత్మా జ్యోతి భా పూలే అని అన్నారు. దేశం లో మహిళలు చదుకుంటున్నారు అంటే దానికి మూలం మహాత్మా నే అని అన్నారు. ఆయనకు నివాళి అర్పించడం అంటే సామాజిక న్యాయం కోసం అందరం కృషి చెయ్యడమే అని అన్నారు. ఈ కార్యక్రమం లో ఆశలు పి.స్వాతి, సంతోష జ్యోతి, రాజేశ్వరి, మంజుల, మాదవి, అనిత, బాలమణి, సరిత, జాన్సీ, లాస్య, పవిత్ర,శృతి, స్వాతి పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ

**కూకట్ పల్లి, (క్రైమ్ మిర్రర్):** శ్రీ మణికంఠ సేవసమితి ఆద్వర్యంలో పంచమి కాలనీ శ్రీ మరెమ్మ తల్లి దేవాలయంలో నిర్వహించిన ఉత్తరణక్షత్ర పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ అయ్యప్పస్వామి జన్మదిన సందర్బంగా మహపడిపూజ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిధులుగా శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్, కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్, సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు , జిల్లా గణేష్, నర్సింగ్ యాదవ్, సతీష్ రావు, హరికృష్ణ, రమేష్ రావు, ముఖ్య అతిథులుగా పాల్గొని అయ్యప్పస్వామిని దర్శించుకొని తదనంతరం పల్లకి ఊరేగింపు, అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ మణికంఠ సేవసమితి కమిటీ సభ్యులు, శ్రీ మరెమ్మ తల్లి దేవాలయ కమిటీ అభ్యులు, మహిళలు, భక్తులు, అధికసంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.




# మహాత్మ జ్యోతిరావు పూలే సమానత్వానికి శాశ్వత ప్రేరణ






**మహాత్మా జ్యోతిరావు పూలే ఆదర్శప్రాయుడు**

**టీజీఐఐసీ చైర్మన్ నిర్మలాజగ్గారెడ్డి.**

**సంగారెడ్డి , ఏప్రిల్ 11 , (క్రైమ్ మిర్రర్):** మహాత్మ జ్యోతిరావు పూలే సమానత్వానికి శాశ్వత ప్రేరణ అని అన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే అందరికీ ఆదర్శప్రాయుడని ఆయన అనుసరించిన మార్గం అందరికీ ఆచరణీయమని టి.జి.ఐ.ఐ.సి చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన జయంతోత్సవాలు ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థుల సంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. ఈ సందర్భంగా చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ పూలే 199 వ జయంతి సందర్భంగా ఆయన త్యాగాలను, సమాజానికి చేసిన సేవలను స్మరించుకు న్నారు. ఒక సామాన్యుడిగా మొదలై ఒక సామాజిక ఉద్యమ కెరటంగా ఎదిగిన పూలే జీవితం అందరికీ ఆదర్శనీయమన్నారు. సామాజిక కార్యకర్తగా,వర్ణ వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన సంఘ సంస్కర్త పూలే భావితరాలకు సైతం మార్గదర్శకుడని ఈ సందర్భంగా గుర్తు చేశారు.సమాజంలో వివక్షకు తావు లేదని, సమానత్వం ఉండాలని జీవితాంతం పోరాడిన మహనీయుడని కొనియడారు. వెనుకబడిన వర్గాలు, దళిత జనోద్ధరణకు పూలే ఎంచుకున్న బాట, అనుసరించిన మార్గం సమాజ శ్రేయస్సు ను కాంక్షించే వారందరికీ స్ఫూర్తిగా నిలుస్తుంద న్నారు. జిల్లా అదనపు కలెక్టర్ చంద్ర శేఖర్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావ్ పూలే 199 జయంతి ఉత్సవాలను జిల్లావ్యాప్తంగా ఘనంగా నిర్వహించడం జరిగిందని అన్నారు . బడుగు బలహీన వర్గాలకు విద్యాపరంగా ఉపాధి పరంగా సమగ్ర అభివృద్ధిని అందించేందుకు మహాత్మ జ్యోతిరావ్ పూలే చేసిన కృషి వెలకట్టలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల శాఖ సంక్షేమ అధికారి జగదీష్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, ప్రజా సంఘాల నాయకులు బీరయ్య యాదవ్, కూన వేణు, మురళి కృష్ణ, అనంతయ్య, దుర్గ ప్రసాద్, రామారావు, మాణిక్యం, ముప్పారం ప్రకాష్, రమేష్ గౌడ్, ఆశన్న గౌడ్, ప్రభుగౌడ్ ప్రవీణ్ కుమార్ ,బాలు, మునిపల్లి సత్యనారాయణ ,రఘు ,అశోక్, విద్యార్థులు,వివిధ ప్రజా సంఘాల ప్రతినిధులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి కుటుంభం కుల పార్టీ కాదు బలమైన క్యాడర్ ఉన్న పార్టీ

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు**

**కూకట్ పల్లి, (క్రైమ్ మిర్రర్):** భారతీయ జనతా పార్టీ 45'వ స్థాపన దివస్ వేడుకలు ఫతేనగర్ డివిజన్ బిజెపి సీనియర్ నాయకులు కంచి మహేందర్ ఆధ్వర్యంలో గౌతం నగర్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొని కార్యకర్తలు అందరికీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. గౌతమ్ నగర్ భూత్ అధ్యక్షుడు రాదేశ్యామ్ పార్టీ జెండా ఆవిష్కరించరు. భారతీయ జనతా పార్టీ కుటుంబం కుల పార్టీ కాదని జాతీయ సమైక్యత భావం కలిగిన పార్టీఅని భారత్ మాతాకీ జై (భారత్ అంటే మన దేశ భూమి) అని, (మాతాకీ జైలి అంటే మన వారసత్వ సంపద సంస్కృతికీ జై) అని భావిస్తూ దేశం పట్ల అంకిత భావం కలిగినటువంటి కార్యకర్తలున్న పార్టీ భారతీయ జనతా పార్టీ అని, భారత్ మాతాకీ జై అనే నినాదంతో దేశంలోని అన్ని వర్గాల ప్రజలను సంరక్షిస్తూ వారి అభ్యున్నతికి పాటుపడుతున్న పార్టీ బిజెపి మాత్రమేనాని రాజేశ్వరరావు తెలియజేశారు. అనంతరం సంఘసంస్కర్త జ్యోతిరావు పూలే198'వ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో యాదగిరి, బాలేష్, రఘు, సురేష్, అశోక్, శివ, గోపాల్, ఉషారాణి, బేతి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన వ్యక్తి జ్యోతిరావు పూలే

**కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి**

**కూకట్ పల్లి, (క్రైమ్ మిర్రర్):** అంటరానితనం నిర్మూలన అన్నగారిన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన వ్యక్తి, గొప్ప సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే అని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి అన్నారు. శుక్రవారం మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఎస్ ఎస్ ఆర్ క్యాంప్ కార్యాలయం లో కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని, మహాత్మ జ్యోతిరావు పూలే చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు తమ్మినేని ప్రవీణ్ కుమార్, గ్రేటర్ హైదరాబాద్ మాజీ కన్వీనర్ మేకల మైకేల్, రైతు బజార్ మార్కెట్ కమిటీ డైరెక్టర్, ఫణీంద్ర కుమార్, కూకట్ పల్లి నియోజకవర్గ మాజీ ఉపాధ్యక్షురాలు రేష్మ, దేవ సహాయం, రవి, రఘునాథ్, బాబు, క్రిస్టఫర్, శ్రీధర్ చారి, పిడికిటి గోపాల్ చౌదరి ప్రసాద్, మహిళా నాయకురాలు మారుతి, యమునా, శృతి, విజయ, దివ్య తదితరులు పాల్గొన్నారు.

